# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 193 | గురువారం | 01 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




## మేడారం భక్తులకు అటవీ శాఖ రుసుం రద్దు

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

రేపటినుంచి ఈనెల 29 వరకు అమలు

2 లో..



# అమ్మల మొక్కులకు.. కల్తీ మద్యం?

చుట్టు పక్కల గ్రామాల్లో పెద్ద మొత్తంలో డంపింగ్

అదే స్థాయిలో డ్రగ్స్, గంజాయి విక్రయించేలా స్కెచ్

రోగాల బారిన పడుతున్న మద్యం ప్రియులు

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

## నిద్ర మత్తులో నిఘా వ్యవస్థ



తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు కోట్లాది మంది గిరిజనులు, గిరిజనేతరులు తరలి రానున్న నేపథ్యంలో ఇదే తమ చీకటి దందాకు అడ్డాగా మార్చుకునేందుకు కొందరు కేటుగాళ్లు సిద్ధపడుతున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే జాతరలో మద్యం ఏరులై పారడం ఆనవాయితీగా వస్తోంది. అయితే దీనిని తమ వ్యాపారానికి ఆసరాగా చేసుకొని ఈ సారి జాతరలో పెద్ద మొత్తంలో కల్తీ మద్యం విక్రయించేందుకు అక్రమార్కులు కుట్రలు పన్నుతున్నట్లు సమాచారం. ఇప్పటికే మేడారం చుట్టూ ఉన్న గ్రామాల్లో డంపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు విలువ చేసే కల్తీ మద్యాన్ని డంప్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. మద్యంతోపాటు అదే స్థాయిలో డ్రగ్స్, గంజాయి విక్రయించేలా స్కెచ్ వేసినట్లు తెలియవచ్చింది. కల్తీ మద్యాన్ని అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం, నిఘా వ్యవస్థ నిద్ర మత్తు వీడకపోవడం అక్రమార్కులకు కలిసొస్తుందన్న ప్రచారం సాగుతోంది.

- వరంగల్ వాయిస్, ములుగు

వివరాలు 2లో..



## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

హనుమకొండ బాలసముద్రం రోడ్డుపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టెన్త్ క్లాస్ విద్యార్థి దుర్మరణం చెందారు. స్కూల్ బస్ ఢీకొనడంతో బొక్క సుఖిత్ (15) అక్కడిక్కడే మృతి చెందారు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో సుఖిత్ పదో తరగతి చదువుతున్నారు. బుక్స్ కోసం స్నేహితుడితో కలిసి బయటకు వచ్చి అనుకోని పరిస్థితిలో మృత్యు వాత పడ్డారు. దీంతో వారి కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

- వరంగల్ వాయిస్, హనుమకొండ



8లో

## రూ.47.66లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ఆమోదం

పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



8లో

## సమస్యల సాధనకు ఉద్యమిద్దాం

ఐక్యత సమావేశంలో పిలుపు

జర్నలిస్టుల పోరాట ఐక్య వేదిక ఆవిర్భావం

# అమ్మల మొక్కులకు..
# కల్తీ మద్యం?



**మేడారం మహా జాతరకు సిద్ధం**

**చుట్టు పక్కల గ్రామాల్లో పెద్ద మొత్తంలో డంపింగ్**

**అదే స్థాయిలో డ్రగ్స్, గంజాయి విక్రయించేలా స్కెచ్**

**రోగాల బారిన పడుతున్న మద్యం ప్రియులు**

**నిద్ర మత్తులో నిఘా వ్యవస్థ**

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా కీర్తి గడించిన మేడారం జాతర కొంతమంది అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తుంది. ములుగు జిల్లా కేంద్రానికి 44 కిలోమీటర్ల దూరంలోని తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని మారుమూల దట్టమైన అడవులు, కొండల మధ్య కొలువై ఉన్న సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు భక్తులు ఎక్కడెక్కడి నుంచో తరలివస్తుంటారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014లో మేడారం జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండువగా గుర్తించింది. దీంతో సమ్మక్క, సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకునే భక్తుల సంఖ్య రెట్టింపైంది. అదే స్థాయిలో కల్తీ మద్యం విక్రయాలు కూడా రెట్టింపైనట్లు ప్రచారం సాగుతోంది. ప్రతి సారి జాతరలో కల్తీ మద్యం విక్రయాలు సాగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించినా పెద్దగా పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నట్లు సమాచారం. ఈ సారి జాతరను కల్తీ మద్యంతో ముంచెత్తాలని పక్కా స్కెచ్ వేసినట్లు తెలియవచ్చింది.

## అదే స్థాయిలో గంజాయి విక్రయం..

మేడారం సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు కోట్లాదిగా గిరిజనులతో పాటు గిరిజనేతరులు కూడా తరలి వస్తుంటారు. అయితే అమ్మలకు మొక్కలు చెల్లించుకున్న తర్వాత కోళ్లు, మేకలను కోయడంతోపాటు మద్యం సేవించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో మేడారంలో మద్యం ఏరులై పారుతోంది. దీన్ని ఆదారం చేసుకుంటున్న కొంతమంది మద్యం వ్యాపారులు కల్తీ మద్యం విక్రయించి పెద్ద మొత్తంలో కాసులు కూడబెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. భక్తులు మత్తులో తూలిపోయేలా డ్రగ్స్, గంజాయి విక్రయించేలా స్కెచ్ వేసినట్లు ప్రచారం సాగుతోంది.

## పెద్ద మొత్తంలో డంప్..

మేడారం భక్తులకు నిషా ఇచ్చేలా చుట్టు పక్కల గ్రామాల్లో ఇప్పటికే పెద్ద మొత్తంలో కల్తీ మద్యంను డంప్ చేసినట్లు చెప్పుకొంటున్నారు. వెంకటాపూర్ మండలంతోపాటు చుట్టు పక్కల మండలాలకు చెందిన కొందరు మద్యం వ్యాపారులు కల్తీ మద్యం విక్రయించి కోట్లకు పడగలెత్తేలా ప్లాన్ వేస్తున్నట్లు జోరుగా చర్చ జరుగుతోంది. కల్తీ మద్యానికి తోడు మండలంలోని పలు గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి యువత అలవాటు పడడంతో భవిష్యత్ అందకారంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## 24/7 సేవలు..

మండల పరిధిలో రెండు మద్యం షాపులుండగా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండల వ్యాప్తంగా 500లకు పైగా ఉన్న బెల్ట్ షాపులు 24/7 సేవలు అందిస్తున్నాయి. కల్తీ మద్యం సేవించిన నిరుపేదలు అనారోగ్యం పాలై మూడు పదుల వయసులోనే తనువు చాలించడంతో ఆ కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో యథేచ్ఛగా కల్తీ మద్యం విక్రయిస్తూ సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్తీ మద్యం సేవిస్తే దగ్గు వస్తుందని, కళ్ల వెంట ఊసులు తోడుతున్నాయంటున్నారు. కాయ, కష్టం చేసి ఉపశమనం కోసం మద్యం సేవిస్తే అనారోగ్య సమస్యలతో హాస్పిటల్ కి వెళ్లాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. గతంలో లైసెన్స్ మద్యం షాపులలో కొందరు వ్యక్తులు నైపుణ్యంతో మూతలు తీసి కొంతమందును తొలగించి కల్తీ మద్యాన్ని నింపి విక్రయించినట్లు ఆరోపణలున్నాయి. మందుబాబుల అవసరాలను గుర్తించిన మద్యం దుకాణదారులు నేరుగా కల్తీ మద్యాన్నే విక్రయిస్తూ నిరుపేదల జీవితాలతో ఆటాడుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నిద్రపోతున్న నిఘా వ్యవస్థ..

చట్ట విరుద్ధంగా కల్తీ మద్యం, డ్రగ్స్, గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నా మామూళ్ల మత్తులో నిఘా వ్యవస్థ నిద్రపోతుందన్న ఆరోపణలున్నాయి. అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సామాన్యుల కుటుంబాలు ఇంకిటి పెద్దదిక్కును కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపిస్తున్నారు. దీంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయంటున్నారు. యువత 24 గంటలు మద్యం మత్తులో తూలుతూ తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సమాజంలో అసాంఘిక కార్యక్రమాలకు తెర లేపుతున్న వ్యక్తులపై నిఘా వ్యవస్థ దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మేడారం భక్తులకు అటవీ శాఖ రుసుం రద్దు

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**రేపటినుంచి ఈనెల 29 వరకు అమలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. దీనిలో భాగంగా జాతర ముగిసే వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 29 వరకు పర్యావరణ రుసుము (ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఫీజు) వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారంల నుంచి వచ్చే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీ శాఖ వసూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్లిక్ ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. అయితే వివిధ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

# సమసిన వివాదం

**గట్టమ్మ పూజారులు, జీపీ అధికారుల మధ్య సయోధ్య**

**సమన్వయ సమావేశంలో అంగీకారం**

**వరంగల్ వాయిస్, ములుగు :** గట్టమ్మ దేవాలయానికి చెందిన నాకపోడు పూజారులు, జాకారం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి మధ్య సయోధ్య కుదిరింది. గురువారం ములుగు మండల ఎమ్మార్వో ఆధ్వర్యంలో గట్టమ్మ పూజారులకు, జాకారం గ్రామపంచాయతీ పాలకవర్గానికి మధ్య సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గట్టమ్మ దేవాలయాన్ని రెండు రోజుల్లో దేవాదాయ శాఖకు అప్పగించడంతోపాటు చట్ట ప్రకారం షాపుల టెండర్లు వేసుకునేలా అంగీకారం కుదిరింది. గట్టమ్మ దేవాలయానికి ధూప, దీప, నైవేద్యాల కింద ఆదివాసీ నాయకుడు, గట్టమ్మ పూజారులకు కొబ్బరి కాయలు, పసుపు, కుంకుమ విక్రయించే షాపులను కేటాయించేందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సురేందర్, కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, అరిగిన సమ్మయ్య, పరిగిలా రవి, అరిగెల సంజీవ, కొత్త రవి, కొత్త రాజేష్, కొత్త నరేష్, మండపు నరేష్, మండపు సురేష్, ఆకుల రవి, ఆకుల రాజు, చిర్రా మహేందర్, చిర్రా రాజేందర్, చర్ల ముతేష్, అచ్చ రాజు, అచ్చ లక్ష్మణ్, ఆకుల రఘు, అరిగిన సుమతి, కొత్త నిర్మల, అరిగెల అనసూయ, చిర్రా సుభద్ర, ముట్లపల్లి సరోజన, చిర్రా అరుణ, చిర్ర స్వరూప, అరిగెల అనిత, ఈర్మిరెడ్డి సారమ్మ, మొట్లపల్లి చంద్రయ్య, మొట్లపల్లి స్రవంతి, ఆకుల ఉప్పలమ్మ, ఆకుల ఎల్లమ్మ పాల్గొన్నారు.



# షాపింగ్ మాల్ ఆక్రమణల కూల్చివేత సరైనదే

**అభిప్రాయపడిన న్యాయస్థానం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ చౌరస్తాలోని వర్ణం షాపింగ్ మాల్ ఆక్రమణల కూల్చివేతలు సరైనదేనని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు షాపింగ్ మాల్ సీజ్ ఆర్డర్ ను తొలగించడానికి న్యాయస్థానం నిరాకరించింది. స్టిల్ట్ ప్లస్ 3 ఫోర్ అనుమతులు పొంది అందుకు విరుద్ధంగా స్టిల్ట్ కు గోడలు, అదనంగా సెల్లార్ నిర్మించిన వర్ణం షాపింగ్ మాల్ నిర్మాణాలను బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించి, సీజ్ చేసిన నేపథ్యంలో ఇట్టి అంశంపై స్టే విధించాలని కోరుతూ సదరు షాపింగ్ మాల్ యాజమాన్యం హై కోర్టును ఆశ్రయించగా గురువారం కేసును డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. సదరు యాజమాన్యాలు సమర్పించిన పిటిషన్లను తప్పు పట్టిన హైకోర్టు నిర్మించే క్రమంలో అనుమతి పొందిన ప్లాన్ కు విరుద్ధంగా నిర్మాణాలు చేశారని ధృవీకరించి కేసును తిరస్కరిస్తూ యథాతద స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని హై కోర్ట్ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి చర్యకు సెక్షన్ 252 ప్రకారం ఆర్ డీఎంఏకు ఆప్పీల్ చేసుకోవాలని హై కోర్ట్ సూచించింది.

## అడవులను వీడి జనారణ్యంలో కలవండి

### ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్
### మావోయిస్టు దంపతుల లొంగుబాటు



**వరంగల్ వాయిస్, ములుగు :** అడవులను వీడి జనారణ్యంలో కలవండి, ప్రభుత్వం ఆదుకుంటుందని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. మావోయిస్టు దంపతులు నూప బీమా అలియాస్ సంజు మచ్చుకి, దుల్హో అలియాస్ సోనీ ములుగు ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ సమక్షంలో గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చకపోవడం, పార్టీపై ప్రజల్లో ఆదరణ సన్నగిల్లడం, ఆనారోగ్య సమస్యలతో కీలక నాయకులు లొంగిపోతున్నారని అన్నారు. లొంగిపోయిన బీమా, సోనీ దంపతులకు ప్రభుత్వం నుంచి రివార్డులు, పునరావాసం అందిస్తామన్నారు. మావోయిస్టు పార్టీలోని వారు లొంగిపోతే ప్రభుత్వం నుంచి పునరావసం కల్పిస్తామని సూచించారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** అనాది కాలం నుంచి వైద్యులు వేలాది ఔషధ గుణాలతో ఉన్న మొక్కలతో మందులను తయారు చేసి మానవునికి ఎటువంటి హాని చెయ్యని వైద్య విధానం ఆయుర్వేదం అని హనుమకొండ సాయిబాబా మందిరం చైర్మన్ మతకుమల్లి హరగోపాల్ అన్నారు. గురువారం కపిల్ ఆయుర్వేద చికిత్స ఆలయం వారి ఆధ్వర్యంలో మందిరంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. 108మంది భక్తులను డాక్టర్ సత్య ప్రకాష్ పరీక్షించి సూచనలు చేశారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, వెయ్యి గండ్ల రమేష్, డాక్టర్ పూస సురేష్ కుమార్ తో పాటు ఆయుర్వేద చికిత్సలయం సిబ్బంది మహేందర్ రెడ్డి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నిరసన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలో ఉన్న యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జోనల్ ఇంచార్జి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులు నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, చదువు పూర్తయిన విద్యార్థుల నుంచి ఫీజు నెంబర్స్ మెంట్ పేరు మీద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ప్రిన్సిపాల్, కాకతీయ యూనివర్సిటీ వీసీలు సమాధానం చెప్పాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజులలో పెద్దఎత్తున నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు.

# పదవులు శాశ్వతం కాదు.. ప్రజా సేవే ముఖ్యం

### జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్ గుప్తా



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** పదవులు శాశ్వతం కాదని ప్రజాసేవ ముఖ్యమని, రఘునాథపల్లి గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకు పనిచేశానని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని రఘునాథపల్లి గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్ గుప్తా అన్నారు. గురువారం స్థానిక కమిటీ హాల్ వద్ద సర్పంచ్ తో పాటు ఉపసర్పంచి మెంబర్లను పూలమాలవేసి మెమొండో అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి కవిత అధ్యక్షత వహించగా పలువురు పాల్గొని మాట్లాడారు. శివకుమార్ మాట్లాడుతూ పదవి లేకున్నా ప్రజాసేవ చేయడం అదృష్టంగా భావించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో మొదటిస్థానంలో ఉండే విధంగా మరిన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని అత్యధిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. తన ఐదేళ్ల పాలనలో తనకు సహకరించిన అధికారులకు పాలకవర్గానికి ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్యల పరిష్కారానికి గ్రామ అభివృద్ధి కోసం తాను శక్తివంచన లేకుండా కృషి చేశానన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా సహకరించిన గత ప్రభుత్వ పాలకులకు, ఇప్పటి పాలకులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఉషా రవి, ఉప సర్పంచి యాదరాములు, వార్డు సభ్యులు నరేష్, నాగేషు, కడారి నాగేషు, అనసూర్య, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా, చిరంజీవి, నాగన్న, గందే శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హెూమియో సెమినార్ కరపత్రం ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ హెూమియో సెమినార్ కరపత్రాన్ని గురువారం హనుమకొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతిక్ ఫిజీషియన్స్ (ఐఐహెచ్ పీ) తెలంగాణ ఉపాధ్యక్షుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడారు. ఈనెల 10, 11న ఐఐహెచ్ పీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హెూమియోపతి జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతీయ సదస్సుకు వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ హెూమియో వైద్యులు హాజరవుతారని చెప్పారు. హైదరాబాద్ పంజాగుట్ట శ్రీనగర్ కాలనీలోని సత్య సాయి నిగమం ఆడిటోరియంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ అధ్యక్షుడు డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని హెూమియోపతి డాక్టర్లు హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.కమల్ కిషోర్, కోశాధికారి డాక్టర్ బాసాని శ్రీకాంత్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ బి.పవన్ కుమార్, సభ్యులు శివకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 16న భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 16న కార్మిక, కర్షక దేశ వ్యాప్త పారిశ్రామిక గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఆల్ మిల్స్ వర్కర్స్ వరంగల్ రిజిస్టర్ నెంబర్ 892 సీఐటీయూ ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, పవర్ లూమ్స్ కాటన్ ఇండస్ట్రీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైదం రత్నం, యూనియన్ అధ్యక్షులు నాయని రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, కాటన్ సెక్షన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అశోక్, కాటన్ సెక్షన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండాల కుమార్ స్వామి, యూనియన్ కార్యదర్శి, వరంగల్ వ్యవసాయ మార్కెట్ వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్ష కార్యదర్శులకు సమ్మె నోటీసులు గురువారం అందజేశారు. కాబట్టి యజమానులు మార్కెట్ పాలకవర్గం కార్మికులు కర్షకులు ప్రజలు సమ్మెను బంద్ ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# 16న కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశవ్యాప్త సమ్మె



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వరంగల్ మహ నగర పాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మహా నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ అన్సార్ రషీద్ కు కార్మికుల సమస్యలపై పుల్ల రమేష్, గాగ్గుల దయాకర్, ముక్కర రామ్మస్వామి, సిగారపు బాబు గార్ల సమ్మె నోటీసు అందజేశారు. మహానగర పాలక సంస్థలో పనిచేయుచున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, లేదా కనీస వేతనం రూ.21000, 26000 చెల్లించాలన్నారు. మలేరియా కార్మికులుగా 90మంది, 452మంది డైలీ వెజ్ కార్మికులుగా కొనసాగిస్తున్నారు. వారిని అవుట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తింపు ఇవ్వాలని కోరారు. పారిశుద్ధ కార్మికులతో స్వేచ్ఛ ఆటో, ట్రాక్టర్లు, దంపర్ బెన్స్, తదితర వాహనాలు నడుపుతున్న కార్మికులను డ్రైవర్లగా గుర్తించాలన్నారు. మహానగర పాలక సంస్థలో రిప్లేస్ మెంట్ కమిటీని రద్దు పరచాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16నజరుగు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాశం రవి యాదవ్, ఏకు సుధాకర్, కుమ్మరి గౌతం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
గురువారం 01, ఫిబ్రవరి 2024
www.warangalvoice.net

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

## ఎస్పీ కిరణ్ ఖరే




**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఆపరేషన్ స్మైల్-10 కార్యక్రమం జనవరి 1 నుంచి 31వరకు నిర్వహించడం జరిగిందని, నెల రోజులలో 41మంది బాల కార్మికులను విముక్తి కల్పించడం జరిగిందన్నారు. అందులో 38 మంది బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారని తెలిపారు. భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో 28మంది, కాటారం సబ్ డివిజన్ పరిధిలో 13మొత్తం 41మంది ఉన్నారని, బాల కార్మికుల యజమానులకు, బాల కార్మికుల తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. జిల్లాలో ఎక్కడయినా బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారి ఆచూకీ తెలపాలని, తల్లిదండ్రులు తమ తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తును నాశనం చేయరాదని సూచించారు. జిల్లాలో బాలకార్మికులు లేకుండా ప్రజలందరూ సహకారం అందించాలని ఎస్పీ కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మోహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, శారీరకంగా, మానసికంగా, లైంగిక ఇబ్బందులు ఎదుర్కొంటే స్థానిక పోలీసు అధికారులకు గానీ, 1098 లేదా డయల్-100 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్-10 బృందంలో పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని , వివిధ డిపార్ట్ మెంట్ అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాశికంటి శ్రీ శ్రేష్ఠ





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని కొత్తూరు జెండా ప్రాంతానికి చెందిన పాశికంటి శ్రీ శ్రేష్ట ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్ లో పాల్గొంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అందులో అత్యంత చిన్న వయస్కురాలు తెలంగాణ నుంచి ఎంపికైన శ్రేష్ట కావడం విశేషం. నగరంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ సీ చదువుతున్న శ్రేష్ట నెల రోజులుగా న్యూఢిల్లీలోల జరుగుతున్న క్యాంపులలో పాల్గొంటుంది. సాంస్కృతిక కార్యక్రమాలు యోగా పరేడ్ ప్రత్యేక కవాతులో ఆమెకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీని కలిసే అవకావం ఆమెకు దక్కింది. ప్రధాని, రాష్ట్రపతి ముందు జరిగిన కార్యక్రమంలో కూడా పాల్గొంది. ఈ అరుదైన అవకాశాన్ని శ్రేష్ట పొందడంలో తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిది

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, పరకాల :** గీసుకొండ మండలం కొమ్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మరుకాల లింగారెడ్డి తల్లి కొమురమ్మ మరణించగా గురువారం అల్లం బాల కిషోర్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీకీ చేసిన సేవలను గుర్తు చేసి వారి కుటుంబానికి రూ.5000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు రుద్రప్రసాద్, మండల నాయకులు మాదాసి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.స్వామి, గ్రామ అధ్యక్షుడు ఈర్ల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు మరుకాల మోహన్ రెడ్డి, కడారి రాజు, బట్టమాకల రాజయ్య, సాయిలి నరేందర్, సాయిలి మధు, మేరబోయిన అశోక్, జక్కుల రాజు, జె.రవి పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని వినతి పత్రం ఇచ్చిన నేషనల్ల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఒక్కరోజు సమ్మె చేస్తున్న సందర్భంగా వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ కే.వెంకటరమణ కలిసి పలు సమస్యలతో పాటు ఈఎస్ఐ సౌకర్యం, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని వినతిపత్రం అందజఏశారు. ఎన్ హెచ్ ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా సమ్మె లో పాల్గొనాలని ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ నేషనల్ హెల్త్ మిషన్ అల్ క్యాడర్స్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ నూర సంపత్ కుమార్, శ్యాం కుమార్, మురళి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ కేసముద్రం మండలంలో పర్యటించి కలవల గ్రామం మోడల్ స్కూల్ ను మహబూబాబాద్ శాసనసభ్యుడు మురళి నాయక్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఏడో, పదో తరగతుల విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను గుర్తించేందుకు పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వసతుల కల్పనపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి రామారావు, పాఠశాలల పర్యవేక్షణ అధికారి విజయ కుమారి, మండల నోడల్ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ అశోక్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గోపా డివిజన్, మండల కమిటీల ఆధ్వర్యంలో మండలంలోని కంటాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు, ఇతర సామాగ్రి కుర్ర శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ జన్మదినాలు సామాజిక సేవా కార్యక్రమాలకు నాందిగా మారడం గర్వకారణం అని తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టడం మంచి పరిణామమని తెలిపారు. ఎన్నేళ్లు బ్రతికామన్నది ముఖ్యం కాదని.. ఎంతమంది హృదయాల్లో స్థానం సంపాదించుకున్నాం అన్నమది ముఖ్యమని అన్నారు. కుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల అభ్యున్నతికి అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చీకటి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు రాయపల్లి యాకయ్య, సర్దార్ సర్వాయి పాపన్న సంఘం అధ్యక్షుడు కోటగిరి కుమార్, కంఠమహేశ్వర గౌడ సంఘ అధ్యక్షుడు నిమ్మల శేఖర్ గౌడ్, నాయకులు దేవేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏనుమాముల వద్ద సూచికల ఏర్పాటు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్ దేశాయిపేట పరిధి సీకేఎం కళాశాల నుంచి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వెళ్లే దారిలో బాబు జగ్జీవన్ రామ్ జంక్షన్ వద్ద తరచు ప్రమాదాలు జరుగుతుండడంతో స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషి ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్నతో కలిసి భారీ వాహనాలు ఒక దిక్కుగా వెళ్లేలా పక్కకు బ్యారికెడ్లు ఏర్పాటు చేసి సూచిక గుర్తులను ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదైన వ్యవసాయ మార్కెట్ ఉండడం వల్ల భారీ, అతి భారీ వాహనాలు వస్తుండడంతో ద్విచక్ర వాహనాలకు, పాదాచారులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీస్ స్థానిక యువత సహకారంతో కార్పొరేటర్ తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు స్థానికులు పవన్, ఉదయ్, నరేష్, హరీష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ అర్బన్ కార్యదర్శిగా మంతెన రాజేష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ కు చెందిన విద్యార్థి నాయకుడు మంతెన రాజేష్ ను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ అర్బన్ కార్యదర్శిగా నియమించారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ అధ్యక్షుడు అప్పరాజు రాజు గురువారం ఈ నియామకంపై ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి దశ నుంచే బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న మంతెన రాజేష్ బీసీ సంక్షేమ సంఘానికి పూర్తిస్థాయిలో తన సహకారాన్ని అందిస్తారని అప్పరాజు రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వారు అన్నారు. తన నియామకానికీ సహకరించిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జీజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సలహాదారు డా.తాళ్ల రవి, రాష్ట్ర కార్యదర్శి వడ్ల కొండ వేణు గోపాల్, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణలకు మంతెన రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## మర్డర్ కేసులో నిందితుడి అరెస్టు



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కిషోర్ కుమారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మర్డర్ కేసులో నిందితుడి అరెస్టు వివరాలను వెల్లడించారు. కౌకొండ గ్రామానికి చెందిన మేకల సిద్దు తండ్రికుమారస్వామి భూ తగాదా విషయంలో వరుసకు బాబాయి అయిన మేకల యుగేందర్ (36)ను జనవరి 30న కౌకొండ గ్రామ సెంటర్ లో గొడ్డలితో నరికి చంపి టూవీలర్ పై పారిపోయాడు. గొడ్డలిని, రక్తం మరకలు ఉన్న డ్రెస్ ను వెల్లంపల్లి కెనాల్ ఏరియా పొదల్లో దాచాడు. గురువారం పరకాల రూరల్ సీఐ శ్రీ మల్లేష్, దామెర ఎస్సై శ్రీ కొంక అశోక్ లు కంఠాత్మ కూర్ సెంటర్ లో వెహికల్ చెకింగ్ చేస్తుండగా నేరస్థుడు తను నేరానికి ఉపయోగించిన ద్విచక్రవాహనాన్ని నడుపుమా హనుమకొండ వైపు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పంచుల సమక్షంలో నేరస్థుడిని పట్టుకొని, బండిని, రక్తం మరకలు ఉన్న దుస్తులను, గొడ్డలిని సీజ్ చేశారు. నిందితుడిని కోర్టు లో హాజరుపరిచి, రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ కిషోర్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక కొంకపాక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై, పరీక్షలలో మంచి గ్రేడ్ సాధించడం కోసం, నిర్భయంగా పరీక్షలు రాయడం ఎలా అనే మొదలైన అంశాలపై కాంప్లెక్స్ స్థాయిలో మండలంలోని పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, మండల నోడల్ అధికారి లింగారెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భిక్షపతి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు పదవతరగతి పరీక్షలపై సూచనలు, అవగాహన కల్పించడం జరిగింది. రిసోర్స్ పర్సన్స్‌గా భాస్కర్, కృష్ణమూర్తి, శాంతికిరణ్, ఆనంద్‌మోహన్, మజర్, రమేష్, మహేశ్వర్ వ్యవహరించారు.

## సర్పంచ్‌ని సన్మానించిన ఎంపీడీవో



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నేటితో 5సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న పులిగిల్ల సర్పంచ్ పాలకుర్తి సదానందంను ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్, ఎంపీవో అఫ్జల్, పులిగిల్ల గ్రామ కార్యదర్శి నర్సింగం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, గ్రామ కార్యదర్శులు, ఎంపీడిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కుతో రాజ్యాంగాన్ని రక్షించండి

### కేయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ డీన్ ఆచార్య సమ్మయ్య



**వరంగల్ వాయిస్, కేయూ :** నల్గొండ, వరంగల్, ఖమ్మం, జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల డీన్ ఆచార్య సమ్మయ్య కోరారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు, కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఓటర్ నమోదు కోసం ఇచ్చిన నేపథ్యంలో, పట్టభద్రులు అయిన విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేధావులు, ఉద్యోగులు, తప్పనిసరిగా తమ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఆన్ లైన్ కానీ ఆఫ్ లైన్ గానీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఓటరు నమోదు కోసం ఈ నెల 6 చివరి గడువు ఉన్నందున త్వరితగలిగిన చేసుకోవాలని కోరారు. ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని అభిప్రాయపడ్డారు.

## సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి అన్నారు. గురువారం మున్సిపల్ అధికారులు తొర్రూరు పరిధిలోని పలు షాపులపై రైడింగ్ నిర్వహించి ప్లాస్టిక్ ను జప్తు చేసి జరిమానాలు విధించామన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భావితరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించాలని ప్లాస్టిక్ వ్యర్థాలతో పరిసరాలు గాలి నీరు కలుషితమవుతాయని వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని విధిగా తగ్గించాలన్నారు. గురువారం సిబ్బందిచే కమర్షియల్ కాంప్లెక్స్ ఎల్ వై ఆర్ రోడ్ లోని పలు షాపులపై రైడింగ్ నిర్వహించి 10కేజీల ప్లాస్టిక్ ను జప్తు చేసి రూ.1000 జరిమానా విధించామన్నారు. మెయిన్ రోడ్డు పైన ఇష్టానురీతిగా చెత్త వేస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానికి రూ.500 జరిమానా విధించామన్నారు. ప్రాపర్టీ టాక్స్ ట్రేడ్ లైసెన్స్ ను ఆన్లైన్ ద్వారా చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరని అన్నారు. ఎవరైతే ప్రాపర్టీ టాక్స్ ట్రేడ్ లైసెన్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తారో వారిపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు తడి పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ బండికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డు ఆఫీసర్స్ పట్టాభి రాంబాయి, బెత్తం వెంకన్న, కిరణ్, ప్రభాకర్, సుధాకర్, రాము, నవీన్, లావణ్య, ఉపేంద్ర, రేణుక, బిల్ కలెక్టర్లు వెంకట్రాం నరసయ్య, శంకరు, వెంకన్న, ప్రశాంత్, యాకయ్య పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా నెహ్రూ నాయక్ దరఖాస్తు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** మహబూబాబాద్ ఎస్టీ రిజర్వుడు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ మాలోత్ నెహ్రూ నాయక్ దరఖాస్తు చేశారు. హైదరాబాద్ లోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అయిన గాంధీ భవన్ లో గురువారం కార్యాలయం ఇంచార్జ్ కు దరఖాస్తు అందించారు. ఈ సందర్భంగా మాలోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించానని, అయినప్పటికీ పార్టీ అధిష్టానం కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అనునిత్యం ప్రజలలో ఉండి రాంచంద్రు నాయక్ గెలుపులో చాలా కష్ట పడి పని చేశానని ఆయన అన్నారు. అధిష్టానం వచ్చే ఎన్నికల్లో నాకే అవకాశం ఇస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాట ఇచ్చినందున తను మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉండేందుకు పోటీకి సిద్ధంగా ఉన్నానని నెహ్రూ నాయక్ సంకేతం ఇచ్చారు. పార్టీ అధిష్టానం తప్పకుండా టికెట్ కేటాయిస్తుందని ఆశాభావం అయన వ్యక్తం చేశారు. అదేవిధంగా పార్లమెంట్ లో ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కష్టపడి ఎంపీగా గెలిపిస్తే దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన గాంధీ కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా అయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు.

## బాణాల అశోక్ కుమార్‌కు సత్కారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టీఎస్ ఎస్పీడీసీఎల్ నూతన డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బాణాల అశోక్ కుమార్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ కార్యదర్శి బక్క దానయ్య ఏడీఈ, కంపెనీ ఉపాధ్యక్షులు రౌతు, రమేష్ కుమార్, కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు కె.బాబు, తౌర్య, రాజారపు చలపతి, కృష్ణ, రవి శ్యాం కుమార్, వెంకటయ్య సుధాకర్, యాకయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ నూతన రిజిస్టార్ మల్లారెడ్డికి సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో తెలంగాణ గ్రాడ్యుయేషట్ ఫోరం (టీజీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డా.చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా రిజిస్ట్రార్ గా నియమింపబడ్డ ఆచార్య పి మల్లారెడ్డిని పలువురు కేయూ అధ్యాపకులు కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎస్సీ,ఎస్టీ డైరెక్టర్ డాక్టర్ కర్రె సదాశివ్, కేయూ కాంపిటీషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ తండా నాగయ్య, డాక్టర్ ఆగపాటి రాజకుమార్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ భిక్షపతి, టీజీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జితేంద్ర, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మదన్ బోస్ తదితరులు రిజిస్టర్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి చిదంబరంను కలిసిన డాక్టర్ రామకృష్ణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుడు కేంద్ర మాజీ మంత్రి చిదంబరంను డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా తమకి అవకాశం కల్పించాలని రామకృష్ణ కోరారు. ఈ సందర్భంలో డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సంవత్సరాల తర్వాత తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని, దీనికి చాలామంది నాయకులు కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి కష్టపడ్డ వారికి న్యాయం జరగాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఎవరైతే జెండాలు మోసారో, కేసుల పాలయ్యారో వారిని కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు గుర్తించి వారికి అవకాశాలు ఇవ్వాలని రామకృష్ణ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ స్థానంలో తనకి అవకాశం కల్పిస్తే ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో గెలుపొందుతానని తెలిపారు. అదేవిధంగా వరంగల్ లో జరగాల్సిన అభివృద్ధి పనులను గాను తాను కృషి చేస్తానని, పేద ప్రజలకు న్యాయం చేకూరుస్తానని రామకృష్ణ అన్నారు.

# రహదారిపై గుంతలను పూడ్చిన కాలనీ వాసులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 02 డివిజన్ యాదవ్ నగర్ సర్కిల్ నుంచి రెడ్డిపురం ఔటర్ రింగ్ రోడ్డు వరకు రహదారి పూర్తిగా గుంతలుగా మారడంతో భగత్ సింగ్ నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కాలనీ వాసులు సొంత డబ్బులు వేసుకొని మొరంతో గుంతలను పూడ్చడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యాదవ్ నగర్ కెనాల్ కట్టపై వచ్చే రోడ్డు మార్గం మొత్తం పూర్తిగా పాడైనందున రోడ్డుకు ఇరుప్రక్కల చెత్తాచెదారంతో ముళ్ల కంపలు నిండి ఉందని గతంలో మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని, కనీసం పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. గత సంవత్సరం జూలై 3, 2023 రోజున గ్రీవెన్స్ లో కూడా మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశామని, ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదని





వాపోయారు. స్థానికంగా ఉన్న పలు కాలనీవాసులు చాలా రకాల ఇబ్బందులకు గురవుతున్నామని, రాత్రి వేళలో చీకటిగా ఉన్నందున ఎంతోమంది ఇక్కడ రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారన్నారని మండిపడ్డారు. వాహనాలు కూడా పాడవుతున్నాయని, కనీసం పట్టించుకునే నాధులే లేరని విమర్శించారు. ఈ మేరకు పలు కాలనీవాసులు సొంత డబ్బులతో మట్టి పోయించుకొని ఎక్కడ గుంతలు ఉంటే అక్కడ మట్టిని పూడ్చడం జరిగిందని తెలిపారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఆగిపోయిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఏర్పాటైన భగత్ సింగ్ కాంగ్రెస్ కమిటీ రెండవ డివిజన్ గౌరవ అధ్యక్షుడు బానోతు కల్పన సింగ్, అధ్యక్షులు ఇటుకాల దాసు, ఉపాధ్యక్షులు వేల్పుల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుగులోతు అశోక్ నాయక్, కోశాధికారి జనగం కృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీతో ఎన్నికల బడ్జెట్

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రానున్న లోక్ సభ ఎన్నికల వేళ అంకెల గారడీతో ఎన్నికల బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కనికట్టు పదాలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలలో ఓట్లు రాబట్టు కోవాలనే ప్రయత్నమే తప్ప కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో పేదలకు ఒరిగేదేమీ లేదని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచి పెడుతూ పేదరికం లేని భారత్ నిర్మిస్తామని కేంద్రం చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉచితాలే వద్దన్న బీజేపీ దేశంలో కోటి ఇండ్లకు 300యూనిట్ల వరకు కరెంట్ ఫ్రీ అంటున్నదని, మోడీ చెబుతున్న సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదాలకే పరిమితం అయిందని విమర్శించారు. పన్నులు చెల్లించే మధ్యతరగతి వర్గాలకు బడ్జెట్ లో ఊరటను ఇవ్వలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనహామీలను కేంద్రం మరోసారి విస్మరించి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, ప్రాజెక్టులకు నిధులను, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని పేర్కొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్వైకేఎస్ అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా పెద్దగౌని రాజు



**వరంగల్ వాయిస్, జనగామ :** ప్రపంచంలోనే అతిపెద్ద యువజన సంస్థలలో ఒకటైన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్ వైకేఎస్) వరంగల్ జిల్లా అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా బీజేపీ జనగామ జిల్లా నాయకుడు పెద్దగౌని రాజుని కేంద్ర ప్రభుత్వ యూత్, స్పోర్ట్స్ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ నియమించారు. ఈ సందర్భంగా పెద్దగౌని రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు అరుట్ల దశమంత్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డికి, జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ గౌడ్, దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, సుంకరనేని కోటేశ్వర రావు, తదితర రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న కార్యకర్త మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** డిపో నుంచి తెలంగాణ కుంభమేళా శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రత్యేక బస్సులు నడపబడునని డీఎం ఎం శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత జాతరకు మహబూబాబాద్ డిపో నుంచి మహబూబాబాద్, గూడూరు పాయింట్స్ నుంచి 90బస్సులు నదిపారు. ఈసారి జాతరకు మహాలక్ష్మి స్కీం రద్దీ దృష్ట్యా 150బస్సులు నడుపుటకు నిర్ణయించారు. అందులో 120బస్సులు వేరే డిపోల నుంచి సమీకరించబడును, 30 బస్సులు మహబూబాబాద్ డిపోకు చెందినవి. జాతర కొరకు స్పెషల్ టికెట్టు ధరలు మహబూబాబాద్ నుంచి పెద్దలకు రూ.350/, పిల్లలకు రూ. 200, గూడూరు నుంచి పెద్దలకు రూ.280, పిల్లలకు: రూ.160గా నిర్ణయించారు. మేడారం జాతర ప్రత్యేక బస్సులలో మహిళలకు, ట్రాన్స్ జెండర్స్ కు మహాలక్ష్మి పథకం ద్వారా జీరో టికెట్స్ పై ఉచిత ప్రయాణం కల్పించడం జరిగింది. మేడారం జాతర ముందస్తు మొక్కులకు మహబూబాబాద్ డిపో నుండిచి 3న శనివారం 10.00 గంటలకు ప్రత్యేక బస్సు ప్రారంభించబడుతోంది.04 ఆదివారం నుంచి రోజు ఉదయం 6 గంటలకు ఒక్క బస్సు బయలుదేరి నర్సంపేట మల్లంపల్లి పస్రా మీదుగా మేడారం చేరుకొని అక్కడ సాయంత్రం 4:30 గంటలకు బయలుదేరి మహబూబాబాద్ 9:00గంటలకు చేరుకుంటుంది. 18 నుంచి 25 వరకు మహబూబాబాద్ బస్ స్టేషన్ లో రెండు ప్రత్యేక జాతర టిక్కెట్ కౌంటర్స్ ఏర్పాటు చేయబడునని, ఈ క్యాంపులో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

# కోటగుళ్లలో సీఐ దంపతుల పూజలు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో గురువారం భూపాలపల్లి సీఐగా నూతనంగా నియమితులైన దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించిన అనంతరం సీఐ దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ



**వరంగల్, రంగసాయిపేట :** నగరంలోని 42వడివిజన్ రంగసాయిపేటలో గురువారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద, అలాగే నెహ్రూ సెంటర్ వద్ద బొడ్రాయి ప్రతిష్ఠాపనల కోసం భూమి పూజ నిర్వహించారు. ఈనెల 11 నుంచి 14 వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు ఉంటాయని వేద పండితులు తెలిపారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన కోసం భూమి పూజ నిర్వహిస్తుండడంతో ఇక బొడ్రాయి పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వేద పండితులు వెలిదే నరసింహమూర్తి, భార్గవ్ శర్మ, ప్రభాకర్ శర్మ, వెలిదే ప్రదీప్ శర్మ , మల్లజ్జల ప్రదీప్ కుమార్ శర్మ, తిరుమల శ్రీధర్ ఆచార్యులు తోపాటు బొడ్రాయి ప్రతిష్ఠాపన నిర్వాహకులు కొల్లూరు యోగానంద్, కేడల పద్మ జనార్ధన్, కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, మరుపల్ల రవి, మంతెన సునీత, నాయిని అశోక్, కేదల మల్లేశం, కత్తి సాంబేశం, జీకే, బైరి రామేశ్వర్, పోతు ధనలక్ష్మి, మండల నర్సింహారాములు ఆర్వైఎఫ్ బాధ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను హెచ్చరించారు. గురువారం నీటి సరఫరా, శానిటేషన్ తీరుపై కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా బల్దియా పరిధి 37వ డివిజన్ తూర్పు కోటలోని పెరుక వాడ, కొత్త గడ్డ ప్రాంతాల్లో నీటి సరఫరా విధానాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పెరుకవాడలో పర్యటించే క్రమంలో నీటి వృథాను గమనించిన కమిషనర్ అరికట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్త గడ్డ ప్రాంతంలో స్థానికుల నివాసాల్లో వెళ్లి నల్లా నీరు వస్తుందా? ఎంత సమయం పాటు వస్తుంది? నీటి ప్రెషర్ ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ కాంట్రాక్టర్ ఎత్తు పెంచడం వల్ల తమకు నీరు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేసిన క్రమంలో చరవాణి ద్వారా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హనుమకొండ పరిధి ఉజిలి బేస్ రాళ్ల చెట్టు వద్ద శానిటేషన్ తనిఖీలు నిర్వహించిన కమిషనర్ పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడు విధులకు రావడం లేదని అధికారులు కమిషనర్ కు తెలియజేయగా విధుల నుంచి వెంటనే తొలగించాలని సీఎంహెచ్ఓను ఆదేశించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ విధులకు హాజరు



కాని సిబ్బందిని ఉపేక్షించేది లేదని, విధులకు గైర్హాజరైతే విధుల నుంచి తొలగించాలని, తర్వాత వస్తే విధుల్లోకి తీసుకోకూడదన్నారు. హాజరు పట్టి పరిశీలన క్రమంలో విధులకు గైర్హాజరైన పీహెచ్ వర్కర్ ను మందలించడంతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది యూనిఫాం ధరించి విధులకు హాజరు కావాలని, లేకుంటే ఆరోజు గైర్హాజరుగా (అబ్సెంట్) వేయాలని సూచించారు. పెగడపల్లి ఎక్స్ రోడ్ (డబ్బాలు)వద్ద పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కమిషనర్ పరిశీలించి, పారిశుధ్య రెగ్యులర్ సిబ్బంది బయో మెట్రిక్ ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, నరేందర్, ఏఈ లు మోజామిల్, హబీబ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు నిరంజన్, ఉపేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ తనకు బాగా కావాల్సిన వాడు

## నటి రష్మిక మందన్న అంతరంగం



రష్మిక మందన్న ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది. ఒక బాలీవుడ్ మీడియాకి తను ఇంటర్వ్యూ ఇచ్చింది, అందులో అన్ని విషయాలు గురించి మాట్లాడుతూ, విజయ్ దేవరకొండ గురించి కూడా మాట్లాడింది. అంటే అతను తనకి ఎంత కావలసినవాడు, అతనితో తనకున్న అనుబంధం అన్నిటికీ ఒక క్లారిటీ ఇచ్చేసింది. తన జీవితంలో విజయ్ ఎటువంటి పాత్ర పోషించాడు అనే విషయం మీద కూడా రష్మిక ఆ ఇంటర్వ్యూ లో మాట్లాడింది. తామిద్దరూ నటులుగా కలిసి పెరిగామని చెప్పుకొంచింది. అందువలన అతను తనకి బాగా కావాల్సిన వాడని, తన జీవితంలో అతని పాత్ర చాలా ముఖ్యమైనది అని కూడా చెప్పింది రష్మిక. 'నా జీవితంలో నేను ఏమి చేసినా అందులో అతని కాంట్రిబ్యూషన్ ఖచ్చితంగా ఉంటుంది. నేను చేసే ప్రతి పనిలో అతని సలహా తీసుకుంటాను, అతని అభిప్రాయం తనకు ఎంతో అవసరమని' రష్మిక ఈ ఇంటర్వ్యూ లో చెప్పింది. ఏదైనా సలహా అడిగితే అతను వెంటనే అవుననే, కాదనో చెప్పాడని, అది ఎందుకు మంచిది, అది ఎందుకు చెయ్యకూడదు అనే విషయాల మీద కూలంకషంగా చెప్పి అప్పుడు తన సలహా ఇస్తాడని చెప్పింది రష్మిక. అందుకే అతను తన జీవితంలో వ్యక్తిగతంగా అందరికంటే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని అతను అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని, విజయ్ దేవరకొండ గురించి రష్మిక ప్రస్తావించింది. ఇప్పుడు చెప్పిన ఈ విషయాలను బట్టి, రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య వున్న బంధం ఎటువంటిదో అందరికీ అర్థం అయిపోయి ఉంటుంది. ఈమధ్యనే రష్మిక నటించిన హిందీ సినిమా 'యానిమల్' చాలా పెద్ద విజయం సాధించి రష్మిక కి మంచి పేరు తీసుకు వచ్చింది. రణబీర్ కపూర్ ఇందులో కథానాయకుడు, సందీప్ వంగ దర్శకుడు. తెలుగులో కూడా కొన్ని పెద్ద ప్రాజెక్టులు రష్మిక చేతిలో వున్నాయి.







# విశ్వంభర కోసం చిరంజీవి కసరత్తు



చిరంజీవి తన తదుపరి సినిమా దర్శకుడు మల్లిడి వసిష్ఠతో 'విశ్వంభర' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి ఒక చిన్న ప్రచార వీడియోని విడుదల చేస్తే అది ఎంత పెద్ద వైరల్ అయిందో కూడా తెలిసిన విషయమే. చిరంజీవి ఈ సినిమా కోసం కొన్ని రోజుల నుండి జిమ్ కి వెళ్లి కసరత్తులు చేస్తున్నారు. అసలు ఈ వయస్సులో చిరంజీవి ఉత్సాహం, అతను కసరత్తులు చేస్తున్న తీరు చూస్తుంటే ఒక యువ నటుడులా కనపడుతున్నారు. అతను అంత చురుకుగా చేస్తున్న ఆ కసరత్తులు వీడియో ఇప్పుడు విడుదల చేశారు, ఇది సామజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఇప్పుడొస్తున్న యువనటులకు చిరంజీవి ఈ వయసులో కూడా చేస్తున్న ఇటువంటి కసరత్తులు స్ఫూర్తినిస్తాయి అనటంలో ఎటువంటి సందేహం లేదు. సినిమా చేస్తున్నప్పుడు ఎంత కష్టపడాలో చిరంజీవిని ఈ వీడియోలో చూస్తే అర్థం అవుతుంది. అతనే ఎన్నోమార్లు అన్నారు, కష్టపడకకుండా చెయ్యకపోతే ఎటువంటి ఫలితం రాదు అని. మొదటి షెడ్యూల్ లో భాగంగా సుమారు రెండు వారాలపాటు ఈ 'విశ్వంభర' సినిమా షూటింగ్ లో చిరంజీవి పాల్గొంటారని తెలిసింది.




# సంజయ్‌లీలా భన్సాలి.. హీరామండి

పీరియాడిక్ డ్రామా, యాక్షన్ ఎంటర్‌టైనర్, ప్రేమకథలు ఇలా జానర్ ఏదైనా కానీ తనదైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటారు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ. దేవదాస్, గంగూబాయి కతియావాడి, బాజీరావ్ మస్తానీ, రామ్ లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే భన్సాలీ నిర్మాతగా మారి తెరకెక్కిస్తున్న తాజా వెబ్ సిరీస్ హీరామండి: ది డైమండ్ బజార్. ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్ తో డిజిటల్ ప్లాట్ ఫామ్ లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో నేరుగా విడుదల కానుండగా.. దీనికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌తో పాటు గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా అదితి రావ్ హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్‌లు మహారాణుల మాదిరిగా దర్శనం ఇచ్చారు. ఒకే ఫ్రేమ్ లో అందాల తారలను దించేశారు. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఇండిపెండెన్స్‌కు ముందు పాకిస్తాన్ లాహోర్‌లో ఉన్న వేశ్యల జీవితాల ఆధారంగా ఈ సిరీస్ రానున్నట్లు తెలుస్తుంది.

# కామాక్షి .. అందాల ఆరబోత

సినిమాల్లో ఒక విధంగా.. అంటే అందంగా, చీరకట్టు ఇలా సంప్రదాయంగా కనిపించే హీరోయిన్లు .. బయట మాత్రం రఫ్ఫాడిస్తారు. వెండితెర మీద సినిమా చూస్తున్నప్పుడు అందులోని కథానాయికలు ఒకలా కనపడతారు, అదే నిజ జీవితంలో సామజిక మాధ్యమంలో వాళ్ళు పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే తెరమీద చూసింది వీళ్ళనేనా అనే సందేహం వస్తుంది. అంతలా ఒకదానితో ఒకటి అసలు పోలికలు వుండవు. 'మా ఊరి పొలిమేర' సినిమా రెండు పార్టులుగా వచ్చింది, మొదటిది డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో నేరుగా విడుదలైతే, రెండోది థియేటర్స్ లో విడుదలైంది. మొదటి పార్టులో ఎంతో బోల్డ్ పాత్రలో కనపడిన కామాక్షి ఆ సినిమాలో ఒక పల్లెటూరి ఆమె పాత్రలో ఒదిగిపోయింది. ఆ సినిమా ఆమెకి మంచి పేరు తీసుకువస్తే, రెండో పార్టులో కూడా ఆమె అదే పాత్రని కంటిన్యూ చేశారు. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది, కామాక్షికి మంచి పేరు తీసుకు వచ్చింది. ఇప్పుడు టాలీవుడ్ ఆమె ఇంకా మంచివి, పెద్దవి చెయ్యాలని అనుకుంటోంది. నిజ జీవితంలో డాక్టర్ గా వున్న కామాక్షి 'పొలిమేర' సినిమా చేతబడి నేపథ్యంగా వచ్చిన కథ కావటంతో, అటువంటివి తాను నమ్మను అని చెప్పారు. ఆ సినిమాకి మాటలు రాయటంలో కూడా కామాక్షి సహాయం చేశారు, అలాగే దర్శకత్వ శాఖలో కూడా పని చేశారు. అన్నీ నేర్చుకోవాలి, తెలుసు కోవాలని అని అంటున్న ఆమె ముందు ముందు దర్శకత్వం చేస్తానేమో అని కూడా చెప్పారు. ఇప్పుడు ఆమె ఒక గ్లామరస్ ఫోటో ఒకటి ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. అసలు 'పొలిమేర' సినిమాల వేసింది ఈమేనా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతలా ఈ గ్లామర్ ఫోటోలో కనిపిస్తున్నారు కామాక్షి.

# రూ.47.66లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ఆమోదం

## పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** భారతదేశ వృద్ధిని పెంచడానికి ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్‌ను ఆమె ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. కేంద్ర బడ్జెట్‌లో వివిధ శాఖలు, పథకాలకు కేటాయింపులు చేశారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు కాగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షల కోట్లుగా అంచనా వేశారు. బ్జడెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. ఆయన ప్రధాని అయ్యాక ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మంత్రంతో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొన్నట్లు వివరించారు.

బడ్జెట్‌లో వివిధ శాఖలకు, పథకాలకు కేటాయింపుల ఇలా ఉన్నాయి. మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు, రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు, రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు, హెూంశాఖకు రూ.2.03లక్షల కోట్లు, వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు, గ్రావిరీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు, ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.78లక్షల కోట్లు, ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.2.13లక్షల కోట్లు, రసాయనాలు, ఎరువుల కోసం రూ.1.68లక్షల కోట్లు, కమ్యూనికేషన్ రంగానికి రూ.1.37లక్షల కోట్లు, గ్రావిరీణ ఉపాధి హావిరీ పథకానికి రూ.86వేల కోట్లు, ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.7,500 కోట్లు, పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.6,200 కోట్లు, సెవిరీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ.6,903 కోట్లు, సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ.8,500 కోట్లు, గ్రీన్ హైడ్రోజన్‌కు రూ.600కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. మధ్యతరగతి ప్రజలకోసం రాబోయే ఐదేళ్లలో రెండు కోట్ల ఇళ్ల నిర్మాణం, కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు వెల్లడించారు.

### అభివృద్ధే లక్ష్యంగా..



**– తిప్పర్తి రాఘవ రెడ్డి, సీనియర్ ఛార్టర్డ్ అకౌంటెంట్**

ఈ రోజు ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా తయారుచేశారు. ముఖ్యంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తయారుచేసిన బడ్జెట్ కావడంతో ఇందులో ఎలాంటి మినహాయింపులు ఇవ్వలేదు. చిన్న, మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకి రూ.25 వేల వరకు ఉన్న టాక్స్ డిమాండ్ ని రద్దు చేయడంతో కోటి మంది పన్ను చెల్లింపుదారులకి లబ్ది చేకూరుతుంది. అలాగే చిన్న, మధ్య తరగతి వ్యాపారస్తులపై ఆర్థిక భారం పడకుండా ఆదాయపన్ను చట్టం కింద ఉన్న 44ఏడీ, 44ఏడీఏ సెక్షన్ ల టర్నోవర్ లిమిట్ ని పెంచడం హర్షణీయం. కానీ ఉద్యోగస్తులకు ఎలాంటి పన్ను మినహాయింపులు ఇవ్వలేదు. ఇది వారికి కొంత నిరాశను కలిగిస్తుంది. యువతకు నామమాత్ర వడ్డీ లేదా అసలు వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడం కోసం లక్ష కోట్ల రూపాయలతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడం అనేది నిరుద్యోగ యువతకి ఎంతో ఉపయోగకరం. రూఫ్ టాప్ సోలార్ ద్వారా కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలి అనుకోవడం ఎంతో హర్షణీయం.

### మహిళలకు అనేక పథకాలు..



**– కుసుమ కవిత, హనుమకొండ**

ఓటాన్ అకౌంటు బడ్జెట్ లో మహిళలకు ఉపయోగకరంగా అనేక పథకాలను ప్రకటించడం హర్షనీయం. 9 నుంచి 14 ఏళ్ల అమ్మాయిలకు సర్వైకల్ క్యాన్సర్ రాకుండా టీకాలు వేయించాలని నిర్ణయించడం నిజంగా మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే 70 శాతం మహిళలకు గృహ నిర్మాణంలో రుణాలు కేటాయించాలని నిర్ణయించడం గొప్ప శుభ పరిణామం.

# కేఈఏ నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉద్యోగుల సంఘం (కేఈఏ) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడిగా కె.దిలీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి.ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా డి.నేహాల్ సుమంత్, సంయుక్త కార్యదర్శిగా ఎన్.విజేత, కోశాధికారిగా ఎం.కుమారస్వామిని ఎన్నికయ్యారు. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం వరంగల్ రెగ్యులర్ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంపై చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా అసోసియేషన్ పాటుపడుతుందన్నారు. ఈ సంఘం తెలంగాణ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు అనుబంధంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులకు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# కొనసాగుతున్న అనధికార నిర్మాణాల తొలగింపు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బల్దియా పరిధిలోని హనుమకొండ రెడ్డికాలనిలో అనధికారికంగా నిర్మించిన ఏసీ షెడ్, కాంపౌండ్ వాల్ ను బల్దియా పట్టణ ప్రణాళిక అధికారులకు గురువారం కూల్చివేశారు. అనధికారికంగా స్థలాలను అక్రమించుకుని నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి, అట్టి నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని సిటీ ప్లానర్ వెంకన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏసీపీ ఖలీల్, పట్టణ ప్రణాళిక అధికారులు, పోలీసు అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు ఉద్యమిద్దాం

## ఐక్యత సమావేశంలో పిలుపు
## జర్నలిస్టుల పోరాట ఐక్య వేదిక ఆవిర్భావం
## ఆడహక్ కమిటీ ఏర్పాటు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులందరు కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని జర్నలిస్టుల సమస్యల పరిష్కార ఐక్యత సమావేశం అభిప్రాయపడింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉద్యమిద్దాం అనే నినాదంతో హనుమకొండలోని తోటాస్ బ్యాంకెట్ హాల్ లో గురువారం నిర్వహించిన సమావేశంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నాంపల్లి నంబూద్రి పాద్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించి సంవత్సర కాలం గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. గత పాలకవర్గం ప్రెస్ క్లబ్ ధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేసిన ప్రస్తుత పాలకవర్గం ఆ డబ్బులను రాబట్టడంలో విఫలమైందన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ హామీల అమలు ఎప్పుడు అని ప్రశ్నించిన వారిని బెదిరించే ధోరణిలో మాట్లాడడం సరికాదన్నారు. ప్రశ్నించడం తమ హక్కన్న నంబూద్రి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడు ప్రశ్నించే గొంతుకగానే ఉంటానన్నారు. మరో సీనియర్ జర్నలిస్ట్ కంజర్ల నర్సింహారాములు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో కొనసాగుతూ ఒక్కో జర్నలిస్ట్ ముప్పై సంవత్సరాల సీనియారిటీని కలిగి ఉన్నప్పటికీ ఇంటి స్థలం లేకపోవడం బాధాకరమన్నారు. ఇంటి స్థలాల కోసం జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. మరో సీనియర్ జర్నలిస్ట్ మగ్ధుమ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. సీనియర్ జర్నలిస్ట్ సిరిపురం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సమస్యల సాధన కోసం ఐక్య కార్యచరణతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నూటంకి ప్రభాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇంటి స్థలాల సాధన కోసం తాము నలభై రెండు రోజులు దీక్షలు చేపట్టామని, ఈ దీక్ష శిబిరాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించి తమకు మద్దతు సైతం తెలిపారని గుర్తు చేశారు. అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఇంటి స్థలాల విషయంలో ఓ మెమోరాండం సమర్పిస్తామన్నారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు వేణుమాధవ్, చెన్న రామకృష్ణ, టీవీ రాజు గౌడ్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, ఎండి శంషోద్దీన్, శివశంకర్, జర్నలిస్టులు లక్ష్మీనారాయణ, ఎంఎస్ రావు, గడ్డం రాజేందర్, నమిడ్ల ప్రమోద్, దురిశెట్టి మధుకర్, తదితరు పాల్గొన్నారు.

### అడహక్ కమిటీ ఏర్పాటు..

జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్ట్ పోరాట ఐక్య వేదిక ఆవిర్భవించింది. వేదిక అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. జర్నలిస్టుల పోరాట ఐక్య వేదిక కన్వీనర్ గా నాంపల్లి నంబూద్రి పాద్, సభ్యులుగా చెన్న రామకృష్ణ, నూటెంకి ప్రభాకర్, సయ్యద్ మగ్ధుమ్, సిరిపురం తిరుపతి రెడ్డి, ఆనంతుల రమేష్, ఎండి శంషోద్దీన్, శివశంకర్, లక్ష్మీనారాయణ, బూజుగుండ్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడిగా టీవీ రాజు గౌడ్ ను ఎన్నుకున్నారు.

# తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం..

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ




గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యుడు నంబూద్రిపాద్ ప్రెస్ క్లబ్ కమిటీపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ప్రకటించింది. ఈ మేరకు గురువారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. పూర్తి పారదర్శకతతో పాలన సాగిస్తున్న మా కమిటీని నిందించే ప్రయత్నం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. క్లబ్ విషయంలో ఏదైనా అనుమానం ఉంటే బాధ్యులను సంప్రదించే అవకాశం ఉంది. చర్చించి నివృత్తి చేసుకునే అవకాశం ఉంది. కనీసం లేఖ రూపంలో తనకు జరిగిన ఇబ్బందిని మాకు తెలియజేయాల్సి ఉంది. అలా కాకుండా మాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ క్లబ్ లో ఏదో జరిగిపోయినట్లుగా ఊహాజనిత విషయాలను ప్రచారంచేసి మాపై అక్కసు వెల్లగక్కటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.
ఏదైనా విషయం పట్ల విమర్శించటానికి ఒక హద్దుంటుంది. ఒక పద్ధతి కూడా ఉంటుంది. అలాకాకుండా కేవలం బురద జల్లటమే పనిగా పెట్టుకుని మాపై రాల్లేయటం సరికాదు. ఎన్నిక కాబడిన కమిటీని ఒక సభ్యుడు ఇష్టారీతిన తూలనాడితే క్లబ్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని సదరు సభ్యుడికి తెలియజేస్తున్నాం. దీనిపై వారం రోజులలో వివరణ ఇవ్వాలని కోరుతున్నాం. క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించమని తెలియజేస్తున్నామంటూ పేర్కొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com